## పెత్తనం కోరడం

2వ పేజీ తరువాయి

తాము కోరి, పదవులు అందరం కలిసి పంచుకుందామని చెప్పివుంటే వీరికి మాట పూరతింపైనా దొరికివుండేది. కాని వివేకానంద రెడ్డిది ఒకేపాలసి - మీ ఇంటికి వస్తాను, నాకేమి ఇస్తావు; మా ఇంటికి వస్తూ నాకేమి తెస్తావు? ఎ.ఐ.సి.సి. సభ్యత్వం మేము తీసుకుంటాము, మీరంతా సహకరించండి అని వర్తమానాలు పంపారు. దానికి ఎటువంటి ప్రత్యుత్తరం వచ్చివుంటుందో మేము వివరించి చెప్పనవసరం లేదు - పాఠకులే వూహించు కోవచ్చు.

డిసిసి అధ్యక్షత విషయంలోనూ ఇదే నగుబాటు ఎదురైంది. దానితో చివరి నిముషంలో మేకపాటి శేఖర్ రెడ్డికి ఆ పదవి కట్టబెట్టదామని పిసిసి ప్రతినిధికి సిఫార్సు చేసివచ్చారు రామనారాయణ రెడ్డి. తనకు మజ్జిగకు గతిలేకున్నా పెరుగుకు చీటి ఇవ్వడం అంటే ఇదే!

ఈ స్థాయి వరకు తెర వెనుకకు పరిమితమై వుండిన ఈ ప్రయత్నాలు మొన్నజరిగిన నెల్లూరు టౌన్ కాంగ్రెస్ కార్యకర్తల సదస్సుతో బహిరంగం చేశాడు రామనారాయణ రెడ్డి. జిల్లా కాంగ్రెస్‌లో వర్గాలు లేవు అనే మాట ఆత్మవంచన అని; కాంగ్రెస్‌లో ప్రత్యేక వర్గం ఏర్పరచక తప్పదని ప్రకటన చేశాడు సభలో. అక్కడ వరకు పరిమితమైతే బాగుండేది; కాని జనార్ధన రెడ్డిని పరోక్షంగా ప్రస్తావిస్తూ - ముసలి నేతల పెత్తనం పోవాలని. హైదరాబాదు నుంచి అప్పుడప్పుడూ నెల్లూరుకు వచ్చి ఒక ప్రెస్‌కాన్ఫరెన్స్ పెట్టి వెళ్లేవారు నాయకులుగా చెలామణి కావడం తాను సహించనని, ఇటువంటివారి వల్ల కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్న దని, పార్టీని తమ భుజాల మీద మోస్తున్న కార్యకర్తలకు భుజాలు అరిగి పోవడం తప్ప న్యాయం జరగడం లేదని మహోపన్యాసం చేశాడాయన.

ఇటువంటి వుపన్యాసాలు వింటే వెంటనే గుర్తుకు వచ్చేది - గురువింద సామెత. పాత సంగతులు వద్దు, నిన్నకాక మొన్న రాపూరు, నెల్లూరు టౌన్‌లో తాము పెట్టిన పి.సి.సి. సభ్యుల పేర్లు ఒక్కసారి జ్ఞాపకం చేసుకున్నా; ప్రతి ఎన్నికలో తాము గెలుపుకోసం తమ అబ్బది పోయినట్లు ఆరాటపడే అంకయ్య గౌడ్ వంటి వారు పదవుల దగ్గరికి వచ్చేటప్పటికి గుర్తుకురారో ఆలోచించుకున్నా - కార్యకర్తలకు జరిగే అన్యాయం గురించి రామనారాయణ రెడ్డి మాట్లాడగలడా?

ఈ ఉపన్యాసానికి ముక్తాయింపుగా - తాము కాంగ్రెస్ పార్టీలో సిఎల్పీ నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్గంలో చేరామని, అక్కడనే కొనసాగుతామని హైదరాబాద్ పత్రికలవారికి ఉప్పందించాడు వివేకానందరెడ్డి.

తమకు అచ్చుబాటు కాదు అనుకొంటే రాత్రికి రాత్రి పార్టీలు మార్చడం అలవాటు ఆనం కుటుంబీకులకు; వర్గాలు మారడం పెద్ద విశేషమేమి కాదు. కానీ, పదేళ్లపాటు ఆశ్రయం ఇచ్చి, పదవులు పంచిన వ్యక్తుల పట్లనే విశ్వాసం చూపలేని వారు తన పట్ల ఎంత విశ్వాసపాత్రంగా వుంటారు అన్న విమర్శ చేసుకోలేని అమాయకుడు కాదు రాజశేఖర్ రెడ్డి? రాయలసీమ ఫాక్షన్ రాజకీయులలో తలపండిన వ్యక్తి ఆయన; వర్గ విధేయతల విషయంలో ఆయనకెవరూ పాఠాలు చెప్పనవసరం లేదు.

అసలు ఇప్పుడు జిల్లా కాంగ్రెస్‌లో వర్గ ఏర్పాట్లు చేసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చిందో అన్నదమ్ములకే తెలియాలి. తమకు ఏ అన్యాయం జరిగితే లేదా ఏ అవమానం జరిగితే వీరు వేరు కుంపటి వెలిగించుకున్నారో తెలియదు. పంచాయితీ ఎన్నికలు కనుచూపు మేరలోకి వచ్చిన సమయంలో పార్టీలో ఈ చిచ్చు పెట్టడం తమకు, పార్టీకి కూడా మంచిది కాదు అన్న విచక్షణ వీరిలో కలగకపోవడం విచారకరం.

ఈ వేరుకుంపటి ప్రభావం ఇటు నెల్లూరు టౌన్‌లో, అటు జిల్లాలో ఇప్పటికిప్పుడు పెద్దగా కనిపించే అవకాశం లేదు. రెండు చేతులు కలిస్తేనే చప్పట్ల శబ్దం వినిపించేది; జనార్ధన రెడ్డి వైపు నుంచి ఈ కుప్పిగంతులకు ప్రత్యుత్తరం వుంటుందనుకోలేము. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వంటి మేరు పర్వతంతో ఢీకొనేటప్పుడే ఆయన శబ్దం చేయలేదు; ఇప్పుడు చలిస్తాడా? *



పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలో ఉన్నత పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామనారాయణ రెడ్డి. ప్రక్కన ఎమ్మెల్సీ డాక్టర్ రాజేశ్వరమ్మ, కాకాని రమణారెడ్డి, తదితరులున్నారు.

## జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

ఎప్పటికప్పుడు వసూలు చేసి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రభుత్వం శాఖలవారీగా కంప్యూటరీకరణ ద్వారా పాలనా యంత్రాంగానికి అన్ని వసతులు కల్పించి తద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించడంతో పాటు ఆదేశాలు, సూచనలిస్తుందన్నారు. నెల్లూరు కమర్షియల్ టాక్స్, డిప్యూటీ కమీషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ వ్యాట్ టాక్స్‌ను 2002 సంవత్సరం ఏప్రిల్ నుండి అమలులోకి వస్తుందన్నారు. కమర్షియల్ శాఖాధికారులు కె.నాగేంద్ర, మల్లిఖార్జునరావు సమావేశంలో మాట్లాడారు.

## సర్పంచ్ కుటుంబానికి సాయం

ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాళెం గ్రామ సర్పంచ్ విడవలూరు శ్రీనివాసులు గుండెపోటుతో మరణించారు. వీరి కుటుంబానికి జె.కె.రెడ్డి 5వేలు, సి.వి.శేషారెడ్డి 2వేలు, తిక్కవరపు బలరామిరెడ్డి, బత్తిన మోహన్‌రెడ్డి, పల్లంరెడ్డి శేషారెడ్డి వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని రిటైర్డ్ టీచర్ జె.సుబ్రహ్మణ్యం ద్వారా శ్రీనివాసులు కుటుంబానికి అందించారు. *


ఆహ్వానం!

ఫిబ్రవరి 10వ తేది

మా కావలి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనను విచ్చేస్తున్న

ఆం.ప్ర. హోమ్ శాఖామాత్యులు దేవేంద్ర గౌడ్

ఆం.ప్ర. ఆరోగ్య శాఖామాత్యులు డాక్టర్ అరుణ

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు బలరామ్

వైద్య విధానపరిషత్ కమీషనర్ డాక్టర్ అంజిరెడ్డి

గార్లకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ఆహ్వానం

కార్యక్రమములు

10.2.2001 ఉదయం 10 గంటలకు

- కొండాపురం - ఆర్.టి.సి. బస్‌స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం, మండల రెవెన్యూ కార్యాలయ భవనం, మండల రిసోర్సెస్ భవన సముదాయాల ప్రారంభోత్సవం.
- తర్వాత జలదంకి ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం ప్రారంభోత్సవం.

మధ్యాహ్నం 2 గంటలకు కావలి టౌన్‌లో

- 2.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవం.
- స్పోర్ట్స్ స్టేడియం శంకుస్థాపన
- షాదీమంజిల్ ప్రారంభోత్సవం.
- పోలీస్ వారి కళ్యాణమండపం శంకుస్థాపన.
- జిల్లా పరిషత్ హైస్కూలులో క్రొత్తగా కట్టిన ఆరు రూములకు ప్రారంభం

మంత్రివర్యులచే జరుపబడును.

ఈ కార్యక్రమంలో అశేషంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.

వంటేరు వేణుగోపాలురెడ్డి, శాసనసభ్యులు - కావలి నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు


Offset Printing at Zaminryot Press, Nellore.